# తాష్కెంట్ లో ఎస్ సి ఓ ప్రభుత్వాధినేతల శిఖర సమావేశములో విదేశాంగ కార్యదర్శి ప్రసంగము

నవంబర్ 29, 2013

1. తాష్కెంట్, ఉజ్బెకిస్తాన్, లో 29 నవంబర్, 2013 న జరిగిన శాంఘాయ్ సహకార సంస్థ (ఎస్ సి ఓ) ప్రభుత్వాధినేతల శిఖర సమావేశము నకు వెళ్ళిన భారత్ డెలిగేషన్ కు భారత విదేశాంగ కార్యదర్శి శ్రీమతి సుజాత సింగ్ ప్రతినిధ్యం వహించారు. సమావేశములో ప్రసంగిస్తూ, ఆమె ప్రాంతీయ త్వరిత ఆర్ధిక అభివృద్ధి ని మరియు కనెక్టివిటీ ని పెంచటములో మరియు తీవ్రవాదమును అరికట్టటము మరియు శాంతిని పెంపొందించటము లో ఎస్ సి ఓ పాత్ర గురించి నొక్కి చెప్పారు. అఫ్ఘానిస్తాన్ పునర్నిర్మాణము లో ఎస్ సి ఓ పెద్ద పాత్ర పోషించాలని ఆమె పిలుపు నిచ్చారు.

2. సమావేశపు ఆవరణ లో, విదేశాంగ కార్యదర్శి ఉజ్బెకిస్తాన్ ఉప విదేశీ మంత్రి, మిస్టర్. మురద్ ఆస్కారోవ్ తో, ఉజ్బెకిస్తాన్ వ్యాపార, గనుల మరియు పరిశ్రమల మంత్రి, మిస్టర్. మొహమ్మద్రెజో సెమత్జడే తో, అఫ్ఘానిస్తాన్ రెండవ ఉప రాష్ట్రపతి, మిస్టర్ మహమ్మద్ కరీం ఖలీలి తో మరియు ఎస్ సి ఓ సెక్రెటరీ జనరల్ మిస్టర్. ద్మిత్రి మెజెంత్సేవ్ తో ద్వైపాక్షిక సమావేశములు జరిపారు.

3. ఎస్ సి ఓ లో 2005 నుండి భారత్ ఆబ్సర్వర్ కంట్రి గా వుంది. ఆరుగురు సభ్యుల ఈ సంస్థ ఇప్పుడు తన సభ్యత్వము పెంచుకోనుంది.

తాష్కెంట్

29 నవంబర్, 2013